క్లుప్తంగా

ఈవీఎంల పనితీరుపై అవగాహన

బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో ఈవీఎంలపై ప్రజలకు మంగళవారం అవగాహన కల్పించారు. ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్ఐ గంగాధర్ అన్నారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు పై వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కు గంగాధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేత హౌస్ అరెస్ట్

కమ్మర్‌పల్లి: భీమ్‌గల్ ఆర్టీసీ డిపోను పునరుద్ధరించాలనే డిమాండ్‌తో చలో భీమ్‌గల్ పేరిట మంగళవారం నిర్వహించనున్న ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఏలేటి మల్లిఖార్జున్‌రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఆయన స్వగ్రామం కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లిలోని స్వగృహంలో ఎస్ఐ రాజశేఖర్ హౌజ్ అరెస్ట్ చేశారు.

ప్రాజెక్ట్ ఉత్సవాలకు ఏర్పాట్లు

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ అరవై వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఉత్సవాలను నిర్వహించనున్నారు. ముప్కాల్ శివారులో పునరుజ్జీవన పథకం పంపు హౌజ్‌లో సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సవాల ఏర్పాట్లను ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ చక్రపాణిలు మంగళవారం పర్యవేక్షించారు. ఉత్సవాలకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.

కనువిందు.. చేప పిల్లల కేంద్రం

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఆనకట్ట దిగువన గల జాతీయ చేప పిల్లల కేందలో ఆనకట్ట పై నుంచి పర్యాటకులకు కనువిందు చేస్తుంది. కేంద్రంలో చేప పిల్లలను పెంచుటకు ఏర్పాటు చేసిన కుండీల్లో నీరు నింపారు. దిగువన సోన్‌పేట్ చెరువు, చెరువు పక్కన గ్రామంలో ఇళ్లు, చేప పిల్లల కేంద్రంలో పచ్చని చెట్లు చడటానికి ఎంతో కనువిందు చేస్తున్నాయి.

నాణ్యతలేని పనులు

వర్ని(మోస్రా): మోస్రాలో వర్షాలకు దెబ్బతిన్న డ్రెయినేజీ కాలువను మంగళవారం బీజేపీ నాయకులు పరిశీలించారు. నాణ్యత లేకుండా పనులు చేపట్టడం వల్లే చిన్నపాటి వర్షానికి పూర్తిగా దెబ్బతిని పడిపోయినట్లు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ భూపాల్ రెడ్డి ఆరోపించారు. కార్యక్రమంలో మోస్రా ఉపసర్పంచ్ బొజ్జ సుదర్శన్ గౌడ్, వార్డు సభ్యులు లింగం, మండల ఉపాధ్యక్షులు హనుమాన్లు, మండల కార్యదర్శి యోగి శ్రీనివాస్, నాయకులు వినోద్, శ్రీహరి, దశరథ్, నరేందర్, మహేందర్, మురళి పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

రుద్రూర్/నవీపేట/కమ్మర్‌పల్లి/వర్ని: ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు మంగళవారం పలు చోట్ల భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. నవీపేటలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాయక్ వాడీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. కమ్మర్‌పల్లిలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు వి.ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకెట రవి తదితరులు కార్మికులకు మద్దతు తెలిపిన వారిలో ఉన్నారు.

వంతెనపై గుంతలతో ప్రమాదకరం

బాల్కొండ: ముప్కాల్ మండలం మెంచిర్యాల్ శివారులో కాకతీయ కాలువపై ఉన్న వంతెనపై ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. జాతీయ రహదారి 63 నుంచి 44వ నంబర్ జాతీయ రహదారిని కలుపుతూ నిర్మించిన రింగు రోడ్డుపై ఏర్పాటు చేసిన వంతెనపై వాహనాల రద్దీ ఎక్కువ ఉంటుంది. ప్రమాదాలు జరగక ముందే అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

విజయం కోసం కష్టపడాలి

కమ్మర్‌పల్లి: ఎన్నికల్లో విజయం కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలని కాంగ్రెస్ నాయకుడు, ఆరెంజ్ ట్రావెల్స్ యజమాని ముత్యాల సునీల్ కుమార్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఆయన ఇటీవల కాంగ్రెస్‌లో చేరడంతో మండలంలోని హాసకొత్తూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఆయన్ను కలిసి అభినందించారు. కార్యక్రమంలో డీసీసీ అధికారి ప్రతినిధి ఏలేటి గంగాధర్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు పడిగెల ప్రవీణ్‌రెడ్డి, నాయకులు గోపిడి లింగారెడ్డి, రేవతి గంగాధర్ పాల్గొన్నారు.

సేవ్ గర్ల్స్.. సేవ్ మణిపూర్

బోధన్‌టౌన్: ప్రపంచ దేశాలు భారత దేశ పంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూ ఆ విధానాలను అనుచరిస్తుంటే స్వదేశంలో మాత్రం మహిళలు, యువతులు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడుతుండటం హేయమైన చర్య అని విద్యార్థినులు ధ్వజమెత్తారు. మణిపూర్‌లో మహిళలపై జరిగిన అఘాయిత్యాలను నిరసిస్తూ యువత ఆధ్వర్యంలో విద్యార్థినులు మంగళవారం ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. సేవ్ గర్ల్స్, సేవ్ మణిపూర్, సేవ్ ఇండియా, సేవ్ డెమోక్రసీ అంటూ నినాదాలు చేశారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటన సమాజం సిగ్గుపడేలా ఉందని, అందుకు బాధ్యులైన వారిని ఉరితీసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

అతలాకుతలం..

- పొంగి పొర్లుతున్న వాగులు
- వాహనాల రాకపోకలకు అంతరాయం
- పలుచోట్ల నీట మునిగిన పంట పొలాలు


మాణిక్‌భండార్ వద్ద జాతీయ రహదారిపై వర్షపు నీరు

డొంకేశ్వర్/ఆర్మూర్‌టౌన్/మాక్లూర్/బాల్కొండ: జిల్లా వ్యాప్తంగా సోమవారం రాత్రి కురిసిన వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లు తున్నాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల పంట పొలాలు నీట మునగడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ముప్కాల్‌లో మొక్క జొన్న పంట నేల కొరిగింది. వేల్పూర్, మోర్తాడ్, ముప్కాల్, మెండోరా మండలాల మీదుగా ప్రవహించే పెద్ద వాగు నిండుగా ప్రవహిస్తోంది. డొంకేశ్వర్ మండలంలోని కోమట్‌పల్లి చెరువు అలుగు రోడ్డుపై నుంచి ప్రవహిస్తుండటంతో నికాల్‌పూర్, ఉమ్మెడ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్మూర్ పట్టణంలోని సంతోష్‌నగర్ కాలనీలోని పలు ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. గుండ్లచెరువు, రెడ్డి చెర్ల చెరువు అలుగు పారుతుండటంతో చేపల వేట కోసం స్థానికులు పోటీ పడ్డారు. మాక్లూర్ మండలంలోని మాణిక్‌భండార్ చౌరస్తా వద్ద 63వ నంబర్ జాతీయ రహదారిపై జలమయం కావడంతో కొద్దిసేపు వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి.


ముప్కాల్ మండలం కొత్తపల్లి శివారులో..


వెల్మటూర్ వద్ద ప్రవహిస్తున్న పెద్దవాగు


ఆర్మూర్ చెరువులో దొరికిన పెద్దచేప


అలూర్ బైపాస్ రోడ్డుపై వరద నీరు


ఆర్మూర్‌లో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు


కోటార్మూర్ వద్ద ధ్వంసమైన రోడ్డు


ఆర్మూర్‌లో అలుగు పారుతున్న గుండ్ల చెరువు


గోవిందపేట్‌లో పంటను పరిశీలిస్తున్న అధికారులు

'కేజ్' ఐడియా


ఇనుప చక్రాల ట్రాక్టర్‌ను ట్రాలీలో ఎక్కించి తీసుకెళ్తున్న రైతు

డొంకేశ్వర్(ఆర్మూర్): పొలాలను దమ్ము చేసేందుకు వినియోగించే కేజ్ వీల్స్‌ను బీటీ రోడ్లపై తిప్పకుండా అన్ని జీపీలు తీర్మానాలు చేశాయి. ఐతే, ఇనుప చక్రాల ట్రాక్టర్‌ను పొలాల వద్దకు తీసుకెళ్లడానికి గ్రామ పంచాయతీలు ఉపాయాన్ని ఆలోచించాయి. ట్రాలీని తయారు చేయించి అందులో కేజీ వీల్స్ ట్రాక్టర్‌ను ఎక్కించి తీసుకెళ్తున్నారు. కొంత రుసుమును రైతుల నుంచి జీపీలు వసూలు చేస్తున్నాయి. రైతులందరూ ఇదే విధానాన్ని అనుసరిస్తే రోడ్లు మరిన్ని కలాలు మన్నికగా ఉండటానికి అవకాశం ఏర్పడుతుంది.

పనుల్లో నాణ్యత పాటించాలి



వర్ని(చందూర్): పనుల్లో నాణ్యత లోపించకుండా నిర్మాణాలు చేపట్టాలని బీఆర్ఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి సూచించారు. చందూరు మండలం లక్ష్మాపూర్‌లో రూ. 30 లక్షలతో చేపడుతున్న సహకార సంఘం అదనపు భవన నిర్మాణ పనులను మంగళవారం సురేందర్ రెడ్డి పరిశీలించారు. సహకార సంఘం అధ్యక్షుడు ప్యారం అశోక్, సర్పంచులు సత్యనారాయణ, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించాలి



ఆర్మూర్‌టౌన్: కార్మికులందరూ ఒక టీమ్‌గా పని చేస్తూ ఆర్మూర్ ఆర్టీసీ డిపోను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఆర్మూర్ ఆర్టీసీ డిపోను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను వినియోగించుకునేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస్, సీనియర్ ట్రాఫిక్ ఎస్సై పారు, సిబ్బంది పాల్గొన్నారు.

షాదీఖానా నిర్మాణాలకు నిధులివ్వండి



బోధన్: షాదీఖానా నిర్మాణాలకు రూ. 2.50 కోట్లు, మైనారిటీల ఉపాధి నిమిత్తం రాయితీతో 2 వేల యూనిట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే షకీల్ ఆమెర్, స్థానిక కౌన్సిలర్లు మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవిత, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నవిపేట మండలంలోని మాటు కాలువ సైడ్ వాల్ నిర్మాణానికి రూ.46 కోట్లు మంజూరు చేయాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ సోహెల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీంద్ర యాదవ్ కౌన్సిలర్లు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి వీఆర్ఏల పాలాభిషేకం



నవీపేట/రుద్రూర్: ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పే స్కేల్ వర్తింపజేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో నవీపేటలో సీఎం కేసీఆర్, రుద్రూర్‌లో సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏలు భూమేష్, దశరత్, రాజేశ్వర్,గంగాధర్, గణేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలి



ఆర్మూర్‌టౌన్: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమరభేరి జీపు యాత్ర మంగళవారం ఆర్మూర్ చేరుకుంది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించకపోతే మంత్రులు, ఎమ్మెల్యేలు రాజీనామ చేయాలన్నారు. వసతి గృహాలు సరిగా లేకపోవడంతో విద్యార్థులు ఇంటికి వెళ్లిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యాక్రమంలో ఎస్ఎఫ్ఐ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి నాగరాజు, విఘ్నేష్, జవహర్‌సింగ్, మహేష్, సంధ్యరెడ్డి, శివ నితిన్, అభి, అరవింద్ పాల్గొన్నారు.

చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి



బోధన్‌టౌన్: నిజాం చక్కెర ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకొని ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిపించాలని డిమాండ్ చేస్తూ న్యాయవాది అడ్లూరి శ్రీనివాస్, పలువురు నాయకులు మిస్డ్ కాల్ ఉద్యమాన్ని చేపట్టారు. మంగళవారం పట్టణంలోని నిజాం చెక్కర ఫ్యాక్టరీ ఎదుట మిస్డ్ కాల్ ఉద్యమం కర ప్రతాలను ఆవిష్కరించారు. ఫ్యాక్టరీకి సంబంధించిన భూములను రక్షించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా 84473 69369 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. ఉపేందర్, బాలక్రిష్ణ, దేవదాస్, లింగం, గాలయ్య, శ్రీనివాస్, రాంబాబు, శ్రీధర్, నయీమ్, మల్లేష్, శివరాం పాల్గొన్నారు.

రోడ్డు కోసం కొనసాగుతున్న దీక్షలు

రెంజల్(బోధన్): కుల సంఘాల అధ్వర్యంలో రెంజల్ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం ముందు చేపట్టిన రిలే నిరాహర దీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం నాటికి దీక్షలు 28 రోజులకు చేరగా గ్రామంలోని నాయీబ్రహ్మణులు దీక్షల్లో కూర్చున్నారు. రెంజల్ నుండి బండల్ల రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని రైతులు నిరసన తెలుపుతున్నారు. నాయీ బ్రహ్మణులు నవీన్, సామి, సత్యన్న, బ్రహ్మయ్య, రైతులు కటికెల శ్రీనివాస్, లోలపు ఒడ్డెన్న, కొండల్‌వాడి శ్రీనివాస్, దేశ్‌పేట్ పోశెట్టి, అన్నం పోశెట్టి పాల్గొన్నారు.

జోరందుకున్న వరి నాట్లు


వెంచిర్యాల్‌లో వరి నాట్లు వేస్తున్న కూలీలు

బాల్కొండ: గత వారం రోజుల నుంచి విస్తరంగా వర్షాలు కురువడంతో ప్రాజెక్ట్‌లకు ఖరీఫ్ పంటకు నీరందించే భరోసా వచ్చింది. దీంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఆయకట్టు భూముల్లో వరి నాట్లు జోరందుకున్నాయి. కాకతీయకాలువలో భారీగా నీటి నిల్వ ఉండటంతో పంపు సెట్ల ద్వారా నీటి సరఫర చేస్తున్నారు. దీనికి తోడు నిత్యం భారీ వర్షం కురుస్తుండటంతో ప్రధాన పొలాలకు కావాల్సిన నీటి లభ్యత లభ్యమవుతుంది. దీంతో ప్రధాన పొలాలను దమ్ము చేసి వరి నాట్లు వేస్తున్నారు. ఉదయం నుంచే పంట చేనుల్లో రైతులు వాలుతున్నారు. మగవారికి వెయ్యి రూపాయాలు, మహిళలకు 600 రూపాయాల కూలీ చెల్లిస్తున్నారు. వరి నాట్లు జోరందు కోవడంతో కూలీలకు కూడ డిమాండ్ పెరిగింది. ప్రాజెక్ట్ లక్ష్మి కాలువ, కాకతీయ కాలువ ఆయకట్టులతో పాటు, చెరువుల ఆయకట్టు భూముల్లో కూడ వరి నాట్లు వేయుటకు రైతులు సిద్ధమవుతున్నారు. సకాలంలో వరి నాట్లువేస్తుండటం పై అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పేదలకు ఉచిత వైద్యమే లక్ష్యం


పల్లె దవాఖానాను ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో

వర్ని(చందూర్): ప్రజలందరికీ ఉచితంగా వైద్యం అందజేయాలన్న లక్ష్యంతో గ్రామ గ్రామాన పల్లె దవఖానాలను నెలకొల్పుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుదర్శనం వెల్లడించారు. చందూర్ మండలం లక్ష్మాపూర్‌లో నిర్మించిన పల్లె దవాఖానాను మంగళవారం ఆయన ప్రారంభించారు. ప్రజలందరికీ అందుబాటులోకి కార్పొరేట్ వైద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని గ్రామ గ్రామాన పల్లె దవఖానాలు, మండల కేంద్రాల్లో 50 పడకల ఆస్పత్రుల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఉచిత వైద్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి, మోస్రా డాక్టర్ విజయకుమార్, చందూర్ సహకార సంఘం అధ్యక్షుడు ప్యారం అశోక్, లక్ష్మాపూర్, చందూర్ సర్పంచ్‌లు సత్యనారాయణ, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదవాలి


పుస్తకాలను పంపిణీ చేస్తున్న తహసీల్దార్

పెర్కిట్(ఆర్మూర్): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తహసీల్దార్ వేణుగోపాల్ గౌడ్ ఆకాంక్షించారు. మండలంలోని చేపూర్ గ్రామానికి చెందిన మీనుగు లక్ష్మణ్ పదవ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు హైస్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలను వితరణ చేశారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి తహసీల్దార్ హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో రాజ గంగారాం, సర్పంచ్ ఇందూర్ సాయన్న, హెచ్ఎం మాధవ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, చార్టెడ్ అకౌంటెంట్ రాజశేఖర్‌తో పాలు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు ఇవ్వాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

రుద్రూర్: అర్హులైన పేదలందరికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఎ. విఠల్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం కోటగిరి మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందచేశారు. అనంతరం విఠల్ గౌడ్ మాట్లాడుతూ తొమ్మిదేళ్ల నంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనందున పేద ప్రజలు నిత్యావసర సరుకులు ఆధిక ధరలకు కొనుగోలు చేస్తునారని వాపోయారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఇచ్చిన రేషన్ కార్డులే తప్పా.. కేసీఆర్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. సంక్షమే పథకాలకు రేషన్ కార్డు కావాలంటున్నారని, రేషన్ కార్డు లేకుండా ఈ పథకాలు ఎలా వర్తిస్తాయని ప్రశ్నించారు. అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని లేనట్టయితే పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నల్ల గంగాధర్, గుడాల రాములు, రాజు, గోపి, నీలి దత్తు, సున్నం శరత్, మక్కవ్వ, శాంత, సాయవ్వ, లింగవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సలహా కేంద్రంతో పేదలకు ప్రయోజనం


సమావేశంలో పాల్గొన్న జడ్జిలు సుల్తానా, వేముల దీప్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నారెడ్డి

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నారెడ్డి ప్రారంభించారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి నసీమ్ సుల్తానా మాట్లాడుతూ ఉచిత న్యాయ సలహా కేంద్రం ద్వారా పేదలకు న్యాయం చేకూరుతుందన్నారు. కక్షిదారులు, న్యాయవాదులకు వాటి ప్రాముఖ్యతను గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, జామెట్రీ బాక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు తుమ్మ సుకేష్, తాళ్ళ శ్రీనివాస్, మామిడి రాజేశ్వర్, కోండి పవన్, శ్రావణ్ పాల్గొన్నారు.

ఏసీపీ బాధ్యతల స్వీకరణ



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఏసీపీగా జగదీష్ చందర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏసీపీగా పని చేసిన ప్రభాకర్‌రావు కామారెడ్డి ఏఎస్పీగా బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా ఏసీపీ జగదీష్ చందర్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని వెల్లడించారు. అనంతరం డివిజన్ పరిధిలోని పోలీసులు ఏసీపీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రిని కలిసిన ఏసీపీ

వేల్పూర్: ఆర్మూర్ ఏసీపీగా బాధ్యతలు తీసుకున్న జగదీష్ చందర్, ఇక్కడ విధులు నిర్వహించి అడిషనల్ ఎస్పీగా పదోన్నతిపై వెళ్తున్న ప్రభాకర్ మంగళవారం వేల్పూర్‌లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – హిడింబ – 11.00, 4.40, 10.20
హత్య (తెలుగు) – 1.55, 7.35

స్క్రీన్-2 – బేబి (తెలుగు) – 11.45, 3.15, 6.45, 10.15

స్క్రీన్-3 – ఓపెన్‌హ్యామర్ (ఇంగ్లీష్) – 10.00, 2.00, 6.00, 10.00

స్క్రీన్-4 – హర్ చాప్టర్ (తెలుగు) – 1.15,
సామజవరగమన – 3.40
ఫొటో స్టూడియో – 6.40
మిషన్ ఇంపాజిబుల్ – 9.30

సంక్షిప్తం

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

బోధన్: మణిపూర్ ఘటనకు నిరసనగా మంగళవారం పట్టణంలో సీపీఎం నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో యేషాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం చూపాలి

మాక్లూర్: కొద్దిపాటి వర్షానికే మండలంలోని మాణిక్‌భండార్ చౌరస్తా వద్ద రహదారిపై నీరు నిలబడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, వాటికి అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ నిజామాబాద్ నగర అధ్యక్షుడు అఖిల్, వినిత్, రోహిత్ డిమాండ్ చేశారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

పెర్కిట్(ఆర్మూర్): మండలంలోని గోవింద్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సబ్ యూనిట్ అధికారి సాయి మాట్లాడుతూ నీటి నిల్వ కారణంగా దోమలు వృద్ధి చెంది డెంగ్యూ వచ్చే అవకాశం ఉందన్నారు. డాక్టర్లు మానస, ఉమేరా యాస్మిన్, హెచ్ఈవో రవి, హెల్త్ సూపర్‌వైజర్ ఆనవాల, ఆరోగ్య కార్యకర్త జక్కుల మోహన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి ఉదారత

పెర్కిట్(ఆర్మూర్): మండలంలోని సుర్బిర్యాల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం స్థానిక ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు పసుపుల రఘునాథ్ టై, బెల్టులను వితరణ చేశారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు సట్లపల్లి గణేష్ విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రవీందర్, ఉపాధ్యాయులు రమేష్, అరుణ్ కుమార్, సత్య రమేష్, ఆనంద్, పీకేవీ ప్రసాద్, పీఎస్ హెచ్ఎం నరేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం

బోధన్: కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హరికాంత్ చారిని నియమించారు. మంగళవారం నిజామాబాద్ నగరంలోని పీసీసీ కోశాధికారి, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి నివాసంలో నియమాక పత్రాన్ని అందించారు.

సీపీఐఎంఎల్ నేతకు నివాళి

మాక్లూర్: అనారోగ్యంతో మృతి చెందిన సీపీఐఎంఎల్ మహబూబాద్ జిల్లా నాయకుడు దేశెట్టి రాంచంద్రయ్యకు జిల్లా ఏఐకేఎంఎస్ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించి నివాళులర్పించారు.